# అంటార్కిటికా

1. ఖండాలన్నిటిలో విస్తీర్ణం దృష్ట్యా అంటార్కిటికా ఖండం స్థానం?

జ. 5వ

2. ప్రపంచంలోని అతి తీవ్రమైన మంచు తుఫానులను నమోదు చేసే ఖండం?

జ. అంటార్కిటికా

3. ప్రపంచంలోని అత్యల్ప ఉష్ణోగ్రత, వర్షపాతాలను నమోదు చేసే ఖండం?

జ. అంటార్కిటికా

4. అంటార్కిటికాలో మంచుపొర పరిమాణం?

జ. 29 మిలియన్ల ఘనపు కిలోమీటర్లు

5. ఈ మంచుపొర కరిగినట్లైతే ప్రపంచ వ్యాప్తంగా సముద్రమట్టాలు సుమారు ఎంత పెరుగుతాయి?

జ. 55 మీ.

6. ప్రపంచంలోని అతి పెద్ద హిమానీ నదాలు?

జ. లాంబెర్ట్, బియార్డ్‌మోర్

7. 'మంచు తీరపు అంచులు' (Ice Shelves) అంటే?

జ. సముద్ర జలాల్లోకి విస్తరించిన మంచుపొర భాగం

8. 'మంచు కొండలు' (Ice Bergs) అంటే?

జ. సముద్రతీరం నుంచి దూరంగా కొట్టుకొనిపోయిన మంచుపొరలోని విశాలమైన భాగాలు

9. ప్రపంచంలో ఇప్పటివరకు కనుగొన్న అతిపెద్ద మంచుకొండ?

జ. 1956లో పసిఫిక్ మహాసముద్ర దక్షిణ ప్రాంతంలో గుర్తించారు

10. ఈ మంచుకొండ పరిమాణం ఐరోపాలోని ఏ దేశం కంటే పెద్దది?

జ. బెల్జియం

11. ప్రపంచంలోని ఖండాలన్నింటి కంటే సగటు ఎత్తు ఎక్కువగా కలిగిన ఖండం?

జ. అంటార్కిటికా

12. అంటార్కిటికాలోని ఎత్తైన ప్రదేశం?

జ. విల్సన్ మాసిఫ్ – 5,140 మీ.

SAKSHI

13. అంటార్కిటికా ఖండాన్ని తూర్పు, పడమరలుగా విభజిస్తున్న పర్వతాలు?

జ. ట్రాన్స్-అంటార్కిటిక్

14. అంటార్కిటికా ఖండం చుట్టూ ఏ పవనాల ప్రభావం ఉంటుంది?

జ. పశ్చిమ పవనాలు

15. ప్రపంచంలో ఇప్పటి వరకు నమోదు చేసిన అత్యల్ప ఉష్ణోగ్రత ఎక్కడ,ఎప్పుడు నమోదు చేశారు?

జ. 88.3°C, రష్యా దేశపు పరిశోధనా కేంద్రం జవోష్టాక్ వద్ద, 1960లో ఆగస్ట్ 24న

16. 'కెటబాటిక్ పవనాలు' అంటే?

జ. అంటార్కిటికా తీర ప్రాంతాల్లో వీచే అతి తీవ్రమైన, దట్టమైన చలిగాలులు

17. మౌసాన్ (Mawson) పరిశోధనా కేంద్రం వద్ద నిలిచి ఉన్న ఒక విమానం మంచు తుఫాను (Bliggard) ప్రభావానికి గురై విచ్ఛిన్నమైన తేదీ?

జ. 1960లో డిసెంబర్, 9

18. ప్రపంచంలోకెల్లా అత్యంత శుష్క ప్రాంతం?

జ. అంటార్కిటికా

19. అంటార్కిటికా ఖండంలోని శుష్క లోయల్లో (Dry Valleys) గడిచిన ఎన్ని సంవత్సరాలుగా వర్షపాతం సంభవించలేదు?

జ. 20 లక్షల సంవత్సరాలు

20. దక్షిణ ధ్రువం వద్ద సూర్యుడు ఉదయించే, అస్తమించే తేదీలు వరుసగా?

జ. సెప్టెంబర్ 23, మార్చి 21

21. అంటార్కిటికాలో చలికాలంలో సూర్యోదయం సంభవించని ఆరునెలల కాలంలో కూడా కటిక చీకటి ఏర్పడదు ఎందువల్ల?

జ. అరోరా ఆస్ట్రాలిస్, ఇతర నక్షత్రాల కాంతి వల్ల

22. 'అరోరా ఆస్ట్రాలిస్' అంటే?

జ. నక్షత్ర కాంతి వల్ల ఆకాశంలో ఏర్పడే రంగు చారలు

23. ప్రపంచంలో వృక్షాలు లేని ఏకైక ఖండం?

జ. అంటార్కిటికా

24. అంటార్కిటికా జంతు సంపద ఎక్కడ ఎక్కువగా ఉంటుంది?

జ. తీరప్రాంత సముద్ర జలాల్లో

25. అంటార్కిటికాలో కన్పించే ప్రధాన జంతువులు?

జ. సీల్ మృగాలు, తిమింగలాలు

26. అంటార్కిటికాలో కన్పించే అరుదైన పక్షి?

జ. పెంగ్విన్

27. 'రూకరీలు' అంటే?

జ. పెంగ్విన్ పక్షుల సమూహాలు

28. అంటార్కిటికాలోని జలాల్లో నివసించే అనేక జంతువులకు, భూభాగంపై ఉండే పక్షులకు ప్రధాన ఆహారం?

జ. క్రిల్

29. 'అంటార్కిటిక్ సంధి' అంటే?

జ. అంటార్కిటికా ఖండంలో భవిష్యత్‌లో 50 ఏళ్ల వరకు పరిశోధనలు చేసుకోవడానికి ఏర్పడిన అంతర్జాతీయ ఒడంబడిక

30. అంటార్కిటికా ఖండంలో ఏ సంవత్సరం నుంచి శాస్త్రీయ పరిశోధనలు జరుగుతున్నాయి?

జ. 1957-58

31. భారతదేశం ఏ పరిశోధనలో ఏ సంవత్సరంలో ప్రవేశించింది?

జ. 1981

32. అంటార్కిటికా ఖండాల్లో మన దేశం పరిశోధనలు చేయడానికి నెలకొల్పిన పరిశోధనా కేంద్రాలు?

జ. దక్షిణ గంగోత్రి, మైత్రి

33. అంటార్కిటికా ఖండం చుట్టూ సవ్యదిశ (Clock wise)లో ఏర్పడిన సముద్ర ప్రవాహాన్ని ఏమంటారు?

జ. పశ్చిమ పవన ప్రవాహం

34. అంటార్కిటికా ఖండంలో అభివృద్ధి చేయడానికి అవకాశం ఉన్న పరిశ్రమ?

జ. విహారయాత్ర పరిశ్రమ

35. అంటార్కిటికా ఖండం ప్రపంచ దేశాలన్నింటికి వేటిని ఎగుమతి చేస్తుంది?

జ. పరిశోధనా రంగపు ఫలితాల్ని, స్నేహాన్ని